www.aksharadarbar.com
శనివారం 30, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
సంచిక : 52 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

ఇద్దరు అదనపు ఎస్పీల
సస్పెన్షన్..
కొనసాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ

అక్షర దర్బార్, హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన పోలీస్ అధికారుల్లో తాజాగా మరో ఇద్దరిపై సస్పెన్షన్ వేటు పడింది. అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను సస్పెండ్ చేస్తూ శనివారం డీజీపీ రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఫోన్ ట్యాపింగ్ కేసు హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో నమోదు కావడం, ఈ కేసు విచారణలో మొదట ఎస్ఐబీలో డీఎస్పీగా పనిచేసిన డి.ప్రణీత్ రావును అరెస్టు చేయడం, అతడిని విచారించిన పోలీసులు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసుతో సంబంధం ఉన్న పోలీస్ అధికారుల ఇళ్లలో సోదాలు జరపారు. ఆ తర్వాత గతంలో ఎస్ఐబీ చీఫ్ గా వ్యవహరించిన ప్రభాకర్ రావుతో పాటు అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, టాస్క్ ఫోర్స్ అదనపు ఎస్పీ రాధా కిషన్ రావు తదితరులపై కేసు నమోదు చేయడం, వీరిలో భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేసి చంచల్ గూడ జైలుకు తరలించడం, ఆ తర్వాత రాధాకిషన్ రావును అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో భుజంగ రావు, తిరుపతన్నలను తాజాగా సస్పెండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో అనేక విషయాలు వెలుగులోకి వస్తుండడం తీవ్ర చర్చనీయాంశమైంది.

బంగారం కోసం
హత్య..

- మహిళ మెడలో నగలు చూసి హత్యకు ప్లాన్ చేసిన దంపతులు
- హతమార్చి బంగారంతో పరార్
- నగలు విక్రయానికి వచ్చి పోలీసులకు పట్టివేత

4

ఓరుగల్లులో కడియం
మంటలు
రాజకీయంగా దుమారం రేపుతున్న పార్టీ మార్పు

- శ్రీహరి దళిత ద్రోహి, నీచుడన్న బీఆర్ఎస్ ముఖ్య నేతలు
- కాంగ్రెస్ కార్యకర్తలను ఎన్ కౌంటర్ చేయించాడన్న ఇందిర
- తనను విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదన్న కడియం
- ఓడిపోవాల్సి వస్తుందనే కావ్య వెనక్కి తగ్గినట్లు వెల్లడి
- కడియంను చేర్చుకోవద్దని హస్తం శ్రేణుల ఆందోళనలు
- పొలిటికల్ హీట్ తో ఆసక్తి రేపుతున్న పరిణామాలు

2 లో

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయంగా ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నేతల వలసలతో పార్టీల్లో సమీకరణాలు రోజురోజుకూ మారిపోతున్నాయి. ప్రధానంగా బీఆర్ఎస్ లోని ముఖ్య నేతల్లో పలువురు కారు దిగుతున్నారు. కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ తో గులాబీ కీలక నేతలు కాంగ్రెస్ బాటపడుతున్నారు. తాజాగా రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు, ఆయన కూతురు హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య బీఆర్ఎస్ వీడిన విషయం తెలిసిందే. వీరిలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి శనివారం హస్తం పార్టీలో చేరగా, నేడో రేపో కడియం శ్రీహరి, కావ్య సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. అయితే వరంగల్ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శ్రీహరి, కావ్యలో ఎవరిని బరిలోకి దింపనుందనేది తేలాల్సి ఉంది. ఈ క్రమంలో శ్రీహరి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధం కావడం రాజకీయంగా మంటలు రేపింది.

ఒకవైపు బీఆర్ఎస్ నేతలు మండిపడుతుండగా, వారు కాంగ్రెస్ లో చేరడాన్ని హస్తం శ్రేణులు సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యంగా వరంగల్ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని మాదిగ సామాజిక వర్గం కడియం శ్రీహరి, కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరికపై తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో కడియం పార్టీ మార్పు వ్యవహారం ప్రస్తుతం ఓరుగల్లు పాలిటిక్స్ లో హీట్ పుట్టించింది.

— అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

కాంగ్రెస్ లో చేరిన
జీహెచ్ఎంసీ మేయర్

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ఇన్చార్జీ దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

4 లో

ఎండిన పంటలను పరిశీలించనున్న కేసీఆర్

అక్షర దర్బార్, హైదరాబాద్ : ఈ సీజన్ లో ఎండిపోయిన పంటలను ఆదివారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరిశీలించనున్నారు. ముందుగా జనగామ జిల్లా దేవరుప్పుల మండలం దరావత్ తండాలో పరిశీలించి అక్కడి రైతులతో మాట్లాడనున్నారు. అక్కడ నుంచి సూర్యపేట జిల్లా తుంగతుర్తి, అర్వపల్లి మండలాల్లో పర్యటిస్తారు. అనంతరం సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహిస్తారు. ఆ తర్వాత నల్గొండ జిల్లా నిడమనూర్ మండలంలో పంటలను పరిశీలించనున్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఓరుగల్లులో కడియం మంటలు..!

- రాజకీయంగా దుమారం రేపిన శ్రీహరి పార్టీ మార్పు
- శ్రీహరి దళిత ద్రోహి, నీచుడన్న బీఆర్ఎస్ ముఖ్య నేతలు
- కాంగ్రెస్ కార్యకర్తలను ఎన్ కౌంటర్ చేయించాడన్న ఇందిర
- తనను విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదన్న కడియం
- ఓడిపోవాల్సి వస్తుందనే కావ్య వెనక్కి తగ్గినట్లు వెల్లడి
- కాంగ్రెస్ లో కడియంను చేర్చుకోవద్దని హస్తం శ్రేణుల ఆందోళనలు
- పొలిటికల్ హీట్ తో ఆసక్తి రేపుతున్న పరిణామాలు..

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని రాజకీయంగా ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నేతల వలసలతో పార్టీల్లో సమీకరణలు మారిపోతున్నాయి. ప్రధానంగా బీఆర్ఎస్ లోని ముఖ్య నేతల్లో పలువురు కారు దిగుతున్నారు. వీరిలో కొందరు కాషాయతీర్థం పుచ్చుకుంటుండగా మెజార్టీ నేతలు హస్తం గూటికి చేరుతున్నారు. కొద్దిరోజులుగా బీఆర్ఎస్ నుంచి నేతల వలసలు పెరిగాయి. కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ తో గులాబీ పార్టీ అధిష్టానం ఉక్కిరిబిక్కిరి అవుతుంది. బీఆర్ఎస్ లోని కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్ బాటపడుతున్నారు. తాజాగా రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు, ఆయన కూతురైన హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్టేషన్ గణపురం ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య బీఆర్ఎస్ వీడిన విషయం తెలిసిందే. వీరిలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో హస్తం పార్టీలో చేరారు. దీపా దాసు మున్షి కాంగ్రెస్ కండువా కప్పి విజయలక్ష్మిని తమ పార్టీలోకి ఆహ్వానించారు. నేడో రేపు కడియం శ్రీహరి, కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైనట్లు ఇప్పటికే స్పష్టత వచ్చింది. అయితే వరంగల్ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శ్రీహరి, కావ్యలో ఎవరిని బరిలోకి దింపనుంది అనేది తేలాల్సి ఉంది. ఈ క్రమంలో కడియం శ్రీహరి బీఆర్ఎస్ ను వీడటం, కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధం కావడం రాజకీయంగా మంటలు రేపింది. కడియం శ్రీహరి కారు దిగటంపై ఒకవైపు బీఆర్ఎస్ నేతలు మండిపడుతుండగా, మరోవైపు కడియం, కావ్య తమ పార్టీలో చేరటాన్ని కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధం కావ్యాన్ని హస్తం శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యంగా వరంగల్ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని మాదిగ సామాజిక వర్గం కడియం శ్రీహరి, కావ్యను కాంగ్రెస్ లో చేర్చుకోవాలనే ఆలోచనపై పార్టీ అధిష్టానం పునరాలోచించాలని కోరుతుంది. కాంగ్రెస్ లో కడియం శ్రీహరిని చేర్చుకోవద్దంటూ ఆందోళనలు జరుగుతున్నాయి. దీంతో కడియం పార్టీ మార్పు వ్యవహారం ప్రస్తుతం ఓరుగల్లు పాలిటిక్స్ లో హీట్ పుట్టించింది.

వరంగల్ లోక్ సభ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం తమ పార్టీ అభ్యర్థిగా కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను ప్రకటించడం, రెండు రోజుల క్రితం కడియం కావ్య పోటీ నుంచి తాను విరమించుకుంటున్నట్లు ప్రకటించడం, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ ఆ పార్టీ అధినేత కేసీఆర్ కు లేఖ పంపిన విషయం తెలిసిందే. దీంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమైనట్లు వెల్లడైంది. ఈ పరిణామాలపై బీఆర్ఎస్ ముఖ్య నేతలైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి గండ్ర వెంకట రమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి తదితరులు శుక్రవారం హనుమకొండలోని తమ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. కడియం శ్రీహరి తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కడియం శ్రీహరిది నీచమైన చరిత్ర అని, ఆయన దళిత ద్రోహి అని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. అహంకారపూరితంగా వ్యవహరించినా కడియం శ్రీహరికి పార్టీ అనేక అవకాశాలను కల్పించినప్పటికీ ఆయన ఇవాళ బీఆర్ఎస్ ను వీడటం దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యేగా ఎన్నికైన కడియం శ్రీహరి తమ పార్టీ వీడి కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధం కావటాన్ని నిరసిస్తూ గులాబీ శ్రేణులు భగ్గుమన్నారు. కడియం శ్రీహరి దిష్టిబొమ్మలకు నిప్పు పెట్టారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల కడియం తీరుపై నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

కాంగ్రెస్ లో నిరసన గళం

బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పిన కడియం శ్రీహరి, కావ్యను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి కలిసి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో శనివారం కడియం శ్రీహరి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని తన అనుచరులతో హైదరాబాదులో సమావేశం అయ్యారు. పార్టీ మార్పు నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై శ్రీహరి తీవ్ర విమర్శలు చేశారు. ఇదిలా ఉంటే కడియం శ్రీహరి, కావ్య కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధం కావడంపై కాంగ్రెస్ పార్టీలో నిరసన గళం మొదలైంది. వరంగల్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో శనివారం అనేక చోట్ల కడియం శ్రీహరికి వ్యతిరేకంగా ఆందోళనలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు సమావేశమై కడియం శ్రీహరి, కావ్య కాంగ్రెస్‌లో చేరికను వ్యతిరేకిస్తున్నట్లు వారు ముకుమ్మడిగా ప్రకటించారు. గత 40 ఏళ్లుగా కడియం శ్రీహరి వల్ల తాము అనేక ఇబ్బందులకు గురయ్యామని, అలాంటి వ్యక్తిని కాంగ్రెస్ పార్టీలోకి ఎలా తీసుకుంటారని వారు ప్రశ్నిస్తున్నారు. పరకాల నియోజకవర్గంలోని పలుచోట్ల కూడా కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరటాన్ని వ్యతిరేకిస్తూ హస్తం పార్టీ నేతలు, కార్యకర్తలు ఆందోళనలు చేశారు. పరకాల నియోజకవర్గంలో కడియం శ్రీహరిని, కావ్యను కాంగ్రెస్ లో చేర్చుకోవద్దని కోరుతూ ధర్నా నిర్వహించారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన దొమ్మటి సాంబయ్యకు వరంగల్ పార్లమెంటు నుంచి కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని కోరారు. శ్రీహరిని కాంగ్రెస్ లో చేర్చుకోవడంపై పునరాలోచన చేయాలని స్టేషన్ ఘన్ పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ సింగాపురం ఇందిర తమ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఈ పరిణామాలతో ఓరుగల్లు రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది.

కడియం దళిత వ్యతిరేకి..
: సింగపురం ఇందిర

కడియం శ్రీహరిని కాంగ్రెస్ లోకి చేర్చుకోవాలన్న నిర్ణయంపై మరో ఆలోచన చేయాలని కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపురం నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇంద్ర పార్టీ అధిష్టానాన్ని కోరారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కడియం శ్రీహరి దళిత వ్యతిరేకి అన్నారు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా నేను దానికి కట్టుబడి ఉంటాను. కాకపోతే ఇక్కడకి వచ్చేసరికి గడిచిన నలభై సంవత్సరాలలో కడియం శ్రీహరి ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తను వదలకుండా కేసులు పెట్టించి ఇబ్బందులకు గురి చేసిండు. ఆయన పగంత కాంగ్రెస్ పార్టీ మీదనే. అలాంటి అతను ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి రావడం వల్ల మళ్ళీ కాంగ్రెస్ కార్యకర్తలు రేపు తమపై ఎలాంటివి రివేంజ్ తీసుకుంటాడో మా మీద అని ఒక భయాందోళన చెందుతున్నారు. కడియం శ్రీహరి నలభై ఏళ్లుగా కాంగ్రెస్ కార్యకర్తలపై ఎన్నో కేసులు పెట్టించడమే కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలను ఎన్ కౌంటర్ కూడా చేయించాడని ఇందిర ఆరోపించారు. మాదిగ సామాజిక వర్గంలో కడియం శ్రీహరిది ఉప కులం అని, నాలుగు దశాబ్దాలుగా ఆయన మాదిగల రిజర్వేషన్లను అనుభవించారని, తన కూతురు దివ్యను కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా గెలిపించడం ద్వారా వచ్చే జనరేషన్ కు కూడా మాదిగల రిజర్వేషన్లు అనుభవించేందుకు ప్లాన్ చేశారని ఆమె ధ్వజమెత్తారు. స్టేషన్ గణపురం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓటమికి తీవ్రస్థాయిలో ప్రయత్నం చేసిన శ్రీహరిని పార్టీలో చేర్చుకునే విషయమై పునరాలోచన చేయాలని ఇందిరా కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు.

దళితులంతా..
‘దొమ్మటి’ వెంటే..

కడియం శ్రీహరికి వ్యతిరేకంగా పరకాలలో దళితుల ధర్నా

అక్షర దర్బార్, పరకాల : వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ దొమ్మటి సాంబయ్యకు కేటాయించాలని కోరుతూ పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కాంగ్రెస్ దళిత నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు పరిధిలో 83 లక్షల మాదిగ సామాజిక వర్గ జనాభా ఉందని అన్నారు. ఎక్కువ జనాభా కలిగిన మాదిగ నాయకులకే వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న దొమ్మటి సాంబయ్యకు టికెట్ ఇస్తే గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మంద రాంచందర్, కౌన్సిలర్ పసుల రమేష్, మాజీ సర్పంచ్ ఇనగాల రమేష్, మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, గూడెల్లి సదన్ కుమార్, ఏకు రవికుమార్, బొచ్చు రవి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ దళిత నాయకులు

కాంగ్రెస్ పార్టీలోకి కడియం శ్రీహరి రాకను వ్యతిరేకిస్తూ స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఆందోళనకారుడిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

సీఎం ఇంటి వద్ద వ్యక్తి ఆత్మహత్యాయత్నం

అక్షర దర్బార్, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి వద్ద శనివారం అలజడి చోటుచేసుకుంది. హైదరాబాద్ జూబ్లిహిల్స్ లోని సీఎం ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తి ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. అక్కడే ఉన్న పోలీసులు వెంటన తేరుకుని అడ్డుకున్నారు. అనంతరం సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్ కు తరలించారు. సీఎం అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడంతో ఈ చర్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తెలింది. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ నేతలు భారీగా చేరుతుండడంతో జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసం సందడిగా ఉంటోంది. ఈ నేపథ్యంలో అక్కడ పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. వారందరూ చూస్తుండగానే ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల అప్రమత్తతతో ప్రాణాపాయం తప్పింది.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

జయముఖిలో మాక్ పార్లమెంట్

అక్షర దర్బార్, నర్సంపేట : మండలంలోని జయముఖి కళాశాలలో శనివారం మాక్ పార్లమెంట్ నిర్వహించారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి భాగ్యలక్షి , అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర సమన్వయకర్త అన్వేష్, కళాశాల ఏవో శంకర్రెడ్డి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

కారు ఢీకొని బాలుడి మృతి

అక్షర దర్బార్, ఖానాపూర్ : రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని బుధరావుపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఖానాపూర్ ఎస్సై రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. బుధరావుపేట గ్రామానికి చెందిన ఎస్కే ఉబేదుల్లా(10) శుక్రవారం స్థానిక మసీదులో నమాజ్ పూర్తి చేసుకొని ఇఫ్తార్ విందుకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చిన కారు ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన బాలుడిని స్థానికులు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి మేనమామ అబిద్ ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ కాసోజు వెంకటచారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రఘుపతి తెలిపారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

- బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- బీఆర్ఎస్ శ్రేణులు అధైర్యపడొద్దు..
- మీకు నేనున్నా.. ఎళ్లవేళలా మీవెంటే..
- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్, పరకాల : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బూటకపు హామీలను అమలు చేసేదాకా ప్రభుత్వంపై కొట్లాడుదామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పరకాలలోని ఎఫ్ జే గార్డెన్స్ లో శనివారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, అన్నివేళలా అండగా ఉంటానని, ఎవరూ ఆధైర్యపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఎవరెన్ని అక్రమ కేసులు పెట్టినా పార్టీలోనే ఉందామని, నేను మీతో పాటే ఉంటానని అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పై ప్రజల తరపున కొట్లాడుదామని పిలుపునిచ్చారు. పరిపాలనను గాలికి వదిలేసి బీఆర్ఎస్ నేతలను, ఎమ్మెల్యేలను కొనే

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. పరకాల ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే 100 పడకల హాస్పిటల్, మంజూరైన రోడ్ల పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

రైతు సేవకు కట్టుబడి పనిచేస్తున్నాం

ఖానాపూర్ పీఏసీఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి

అక్షర దర్బార్, ఖానాపూర్: రైతు సేవకు కట్టుబడి తమ పాలకవర్గం పనిచేస్తోందని ఖానాపూర్ పీఏసీఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి అన్నారు. శనివారం కార్యాలయంలో 65వ మహాజనసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ.. తమ పాలకవర్గం రైతుసేవే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. సంఘ అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తున్న రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం ద్వారా రైతులకి ఎళ్లవేళలా ఎరువులు అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఈవో ఆంజనేయులు, వైస్ చైర్మన్ వేణుకృష్ణ, డైరెక్టర్లు అశోక్, భాగ్యలక్షి , కుమారస్వామి, లక్ష్మణ్, రమేష్, అచ్యుతం, రవీందర్ రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల నిరసన..

అక్షర దర్బార్, పరకాల : కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంక్ అకౌంట్ లను ఫ్రీజ్ చేయడాన్ని నిరసిస్తూ పరకాల పట్టణ, నడికూడ మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు శనివారం పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి హాజరై మాట్లాడారు. బీజేపీ ఎన్ని అడ్డంకులను పెట్టినా కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపలేరని అన్నారు. నడికూడ మండల కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో మండలం అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరకాలలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

వరంగల్‌లో ఎగిరేది కాషాయ జెండానే..

వరంగల్ లోకసభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్

అక్షర దర్బార్, పరకాల : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి ఎగిరేది కాషాయ జెండానే అని బీజేపీ వరంగల్ లోకసభ అభ్యర్థి అరూరి రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. పరకాల నియోజకవర్గంలో బూత్ అధ్యక్షులు, కార్యకర్తలతో శనివారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో అరూరి రమేష్ పాల్గొని మాట్లాడారు. రేపటి మన తెలంగాణ భవితను మార్చబోయేది ఈ గెలుపేనని అన్నారు. కార్యక్రమంలో పార్లమెంటు ప్రభారి మురళీధర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, నాయకులు కాళీ ప్రసాద్, నియోజకవర్గ కన్వీనర్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, టీ.రాజేశ్వర్ రావు, పార్లమెంట్ కన్వీనర్ కుమార స్వామి, పరకాల అసెంబ్లీ ప్రభారి రమేష్, విజయచందర్ రెడ్డి, సంతోష్ కుమార్, గురుప్రసాద్, జయంత్ లాల్, రాజ భద్రయ్య, దేవేందర్ రెడ్డి, మేఘనాథ్, భద్రయ్య, పుర్ణాచారి, రాంబాబు పాల్గొన్నారు.

అరూరిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

అవినీతికి కేరాఫ్ బీఆర్ఎస్

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య

అక్షర దర్బార్, మల్హర్ : అవినీతికి కేరాఫ్ బీఆర్ఎస్ నాయకులని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆరోపించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు పదేళ్లుగా అధికారంలో ఉండి వందల కోట్ల అవినీతి ఆస్తులు, హత్యలు, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులకు ప్రజా సంక్షేమంపై అవగాహన, శ్రద్ధ లేవని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అవినీతిలో కూరుకుపోయిన బీఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు.

వింత పక్షి సంచారం..

అక్షర దర్బార్, నర్సంపేట : మండలంలోని కాకతీయ నగర్ లో ఓవింత పక్షి ప్రజలను శనివారం కనువిందు చేసింది నర్సంపేట పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న కాకతీయనగర్ గ్రామంలో నూనె మల్లయ్యకు చెందిన వ్యవసాయ బావి వద్ద వింత ఆకారంలో ఉన్న పక్షి అరటి చెట్టుపై వాలింది. దీంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున అక్కడికి వెళ్లి వింత పక్షిని ఆసక్తిగా తిలకించారు. రెండు రోజులుగా పక్షి ఇక్కడే మకాం వేసిందని స్థానికులు తెలిపారు.

రాష్ట్రపతి నుంచి అవార్డును అందుకుంటున్న పీవీ తనయుడు ప్రభాకర్ రావు

పీవీకి భారతరత్న..

పీవీ నరసింహారావు తరపున అవార్డును అందుకుంటున్న పీవీ తన యుడు ప్రభాకర్ రావు

అక్షర దర్బార్, ఢిల్లీ : దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్న ప్రదానోత్సవం శనివారం జరిగింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పురస్కారాలను అందజేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు అవార్డు లభించింది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మొత్తం ఐదుగురికి భారతరత్న అవార్డులను ప్రకటించింది. వారిలో మాజీ ప్రధానులు చౌదరీ చరణ్ సింగ్, పీవీ నరసింహారావు, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వాణీ, బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ ఉన్నారు. వీరిలో అద్వాణి మినహా మిగతా నలుగురికి మరణానంతరం ఈ అవార్డు లభించింది. కాగా, పీవీ నరసింహారావు తరపున ఆయన కుమారుడు పీవీ ప్రభాకరరావు, చౌదరీ చరణ్సింగ్తరపున ఆయన మనవడు జయంత్చౌదరీ, వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్పుర స్కారాన్ని ఆయన కుమార్తె నిత్యారావు, కర్పూరీ ఠాకూర్అవార్డును ఆయన కుమారుడు రమేశ్నాథ్ఠాకూర్అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం అద్వాణీ ఇంటికెళ్లి భారతరత్న ప్రదానం చేయనున్నారు.

అరూరి వద్దంటేనే కావ్యకు టికెట్

- **బీఆర్ఎస్ టికెట్ పై కడియం శ్రీహరి**
- **వరంగల్ లో బీఆర్ఎస్ బలహీన పడిందని వ్యాఖ్య**
- **అనుచరులతో సమావేశం**

సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి, హాజరైన కడియం అనుచరులు

అక్షర దర్బార్, స్టేషన్ ఘన్ పూర్ : అరూరి రమేష్ వద్దు అంటేనే కడియం కావ్యకు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చారని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. శనివారం హైదరాబాదులో స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలోని తన అనుచరులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఒడిదుడుకులను ఎదుర్కొంటోందని అన్నారు. ఆ పార్టీ నాయకులు చాలా మంది అయోమయంలో ఉన్నారని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా మంది నాయకులు పార్టీని వీడి ఇతర పార్టీల్లో చేరుతున్నారని అన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో నాయకుల నుండి ఎలాంటి సహకారం లభించలేదు. సమావేశాలు ఏర్పాటు చేద్దాం అంటే ఏవేవో కారణాలు చెబుతున్నారు. నా వెంట ఉన్న నాయకులు, కార్యకర్తలు పదేళ్లు అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లుగానే ఉన్నారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గాన్ని ఇంకా ఎంతో అభివృద్ధి చేసుకో వాల్సి ఉంది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకో వాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. మొదటిసారి పోటీ చేస్తున్న కడియం కావ్యను ఓడిపోయే పార్టీ నుండి పోటీ చేయించొద్దని అనుకున్నాం. ఎవరిని అడగకుండానే ఈ నిర్ణయం తీసుకున్నాం. నియోజక వర్గ నాయకులు పెద్ద మనసుతో మమ్మల్ని క్షమించాలి. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయమని పిలుపు వస్తోంది. నిన్న ఏఐసీసీ, పీసీసీ ప్రతినిధులు కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. నియోజకవర్గ నాయకులను, కార్యకర్తలను అడిగిన తర్వాతే నిర్ణయం చెబుతానని చెప్పాను. మీ అందరి అభిప్రాయం మేరకే నా నిర్ణయం ఉంటుంది. మీ అందరి సహకారంతోనే నేను ముందుకు వెళ్తానని అన్నారు. సమావేశంలో శ్రీహరి కూతురు కడియం కావ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీదే గెలుపు

డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రు నాయక్

అక్షర దర్బార్, మరిపెడ: పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ కు డోర్నకల్ నియోజకవర్గంలో భారీ మెజార్టీ రావాలన్నారు. దీని కోసం రాష్ట్ర పార్టీ ఆదేశాలకు అనుగుణంగా నియోజకవర్గంలో చేరికలు ఉంటాయని తెలిపారు. మండల స్థాయిలో సీనియర్ పార్టీ లీడర్లు చేరికలపై దృష్టి సారించాలని, పార్టీలో చేరిన నేతలను సమన్వయం చేసుకోవాలన్నారు. కొత్త నాయకుల రాకతో కొంతమంది నాయకులు అభద్రతాభావానికి లోనవుతున్నారని, కానీ గత పది సంవత్సరాలుగా తన వెన్నంటి ఉన్న నాయకులను, కార్యకర్తలను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని, వారి ప్రాధాన్యత వారిదేనని స్పష్టంచేశారు.

బంగారం కోసం బలి తీసుకున్నారు..

- **మహిళపై బంగారం చూసి మోజు**
- **పథకం రచించి హత్య**
- **నగలతో ఉడాయింపు**
- **విక్రయానికి వచ్చి పట్టివేత**

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ రవీందర్

నర్సంపేట, అక్షర దర్బార్: బంగారం చూసి మోజు పడి ఇద్దరు పిల్లలు ఉన్న మహిళను దంపతులు బలి తీసుకున్న దారుణ ఘటన దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించిన వివరాలను ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ మీడియా సమావేశంలో వివరించారు. మైసంపల్లి గ్రామానికి చెందిన వెంగల సుప్రియ భర్త రాజ్ కిరణ్ తో కలిసి నివాసం ఉంటున్నారు. ఇటీవల అనారోగ్య కారణాలతో ఆసుపత్రి విచారణ కోసం మృతురాలు సుప్రియ నిందితురాలి స్నేహితుడు అయిన శశికాంత్ కి ఫోన్ చేసి వివరాలు అడుగుతుంది. శశికాంత్ తో సహజీవనం చేస్తున్న నిందితురాలు శిరీష సుప్రియపై అనుమానపడి శశికాంత్ తో కలిసి మైసంపల్లికి వచ్చి సుప్రియకు వార్నింగ్ ఇస్తుంది. ఆ సమయంలో సుప్రియ ఒంటిపై ఉన్న బంగారాన్ని చూసి దొంగిలించాలనే దురాశతో ఈ నెల 23న ఎవరూలేని సమయంలో సుప్రియ ఇంటికి చేరుకుని ఆమెపై దాడి చేసి హత్యకు పాల్పడ్డారు. అనంతరం సుప్రియ ఒంటిపై ఉన్న బంగారం, ఇంట్లో ఉన్న బంగారాన్ని తీసుకుని హైదరాబాద్ పరారయ్యారు. ఈ క్రమంలో బంగారాన్ని విక్రయించేందుకు ఖానాపూర్ మండలంలో తెలిసిన వారి దగ్గరికి రాగా వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న ఖానాపురం పోలీసులకు తారాసపడి పారిపోయే ప్రయత్నం చేసి పట్టుబడ్డారు. విచారణ చేయగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు డీసీపీ రవీందర్ తెలిపారు. హత్యకు పాల్పడిన ఇద్దరు నిందితులను రిమాండుకు పంపి, హత్యకు ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనపరుచుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన ఏసీపీ కిరణ్, సీఐ రాజగోపాల్, దుగ్గొండి ఎస్సై పరమేష్, ఖానాపూర్ ఎస్సై రఘుపతిని డీసీపీ అభినందించారు.

కాంగ్రెస్ లో చేరిన మేయర్, మాజీ ఎమ్మెల్సీ

పార్టీలోకి ఆహ్వానించిన సీఎం, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జీ దీపాదాస్ మున్షీ

పార్టీలోకి ఆహ్వానిస్తున్న దీపా, సీఎం

అక్షర దర్బార్, హైదరాబాద్ : హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జీ దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. లోకసభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ కీలక నేతలు పార్టీని వీడితుండటంతో అయోమయంలో పడింది. ఇప్పటికే పలువురు కీలక ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, ఇతర నేతలు పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్, బీజేపీల్లో చేరారు. తాజాగా ఆ జాబితాలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ చేరారు. రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కడియం కావ్య పార్టీకి గుడ్ బై చెప్పేశారు. వీరు హస్తం పార్టీలో చేరడానికి రంగం సిద్ధమైంది

కోటంచ ఆదాయం

రూ.15.62 లక్షలు..

అక్షర దర్బార్, రేగొండ : మండలంలోని శ్రీ లక్ష్మీ నరసింహ కోటంచ జాతర ఆదాయం రూ.15.62 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 19 నుంచి 27 వరకు జరిగిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు సమర్పించారు. శనివారం వరంగల్ ఏసీ దేవాదాయ శాఖ సహాయ పర్యవేక్షకులు శేఖర్ ఆధ్వర్యంలో హుండీలను లెక్కించారు. అదే విధంగా వెండి 2.300 గ్రాములు, మిశ్రమ బంగారం 0.59 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ఆలయ ప్రధాన అర్చకులు బుచ్చమాచార్యులు, అర్చకులు శ్రీనివాసచార్యులు, బుచ్చమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.